ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం । 17 । ఆగస్టు । 2025 । పేజీలు 6

# పెద్ద చెరువు ఉధృత ప్రవాహం

**-ప్రజలను అప్రమత్తం చేస్తున్న పోలీసులు**

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 16.(ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లాలో గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్దచెరువు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో చుట్టుపక్కల ఎవరినీయకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకున్నారు. బారికేడ్లు ఏర్పాటు చేశారు. గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు.



# జలకళ



## పోచారం ప్రాజెక్ట్ కు వరద

నాగిరెడ్డిపేట్,ఆగష్టు16(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్ట్ పొంగి పొర్లుతుంది. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాలైన లింగంపేట,గుండారం వాగుల ద్వారా భారీగా వరద నీరు చేరుతుండంతో పోచారం ప్రాజెక్ట్ జలకళను సంతరించుకుంది. ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో 12867 క్యూసెక్కులుగా నీరు వచ్చి చేరుతుండడంతో అలుగు పై నుంచి పొంగి పొర్లి మంజీరా నదీ కాలువ ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్ట్ లోకి ప్రవేశిస్తుందని డిఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిండడంతో మండల ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం1464 అడుగులకు గాన, 1464 అడుగులుగా ఉందని నీటి సామర్థ్యం 1.820 టిఎంసిలు గాను 1.820 టిఎంసిలుగా ఉందని ఇరిగేషన్ డిఈ వెంకటేశ్వర్లు తెలిపారు.

### సందర్శించిన అధికారులు..

పోచారం ప్రాజెక్ట్ నిండి నిండుకుండల ప్రవహించడంతో అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పర్యవేక్షిస్తున్నారు.శనివారం ఏల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి,డిఎస్పీ శ్రీనివాస్ రావు సందర్శించి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని,చేపల వేటగాళ్లు వేటకు వెళ్ళద్దని రైతులు పొలాల్లో స్థంబాలు తీగలకు దూరంగా ఉండాలని వారు సూచించారు.ప్రాజెక్ట్ ను తిలకించడానికి పర్యాటకులు వెళ్లకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.వారి వెంట తహాశీల్దార్ శ్రీనివాస్ రావు,ఎస్సై భార్గవ్ గౌడ్,ఆర్ఐ మహమ్మద్ ఉన్నారు.

# ఎడపల్లి లో 9.8 మిల్లీమీటర్ల వర్షపాతం





ఎడపల్లి ఆగస్ట్ 16(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలంలో గత రాత్రి కురిసిన భారీ వర్షంతో 9.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఎడపల్లి మండల తాహాసిల్దార్ దత్త్రాద్రి, కార్యాలయ ఏఎస్ఓ. ఇ%శీ%దు తెలిపారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామీణ ప్రాంత ప్రజలతోపాటు ఎడపల్లి మండల కేంద్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాహాసిల్దార్ దత్త్రాద్రి కోరారు. పురాతన నివాసపు పెంకు ఇండ్లలో ఉంటున్న ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు. చెరువులు, కుంటలు, వాగులు నిండుకొని ఉన్నందున ఆయకట్టు, కింద ఉన్న లోతట్టు గ్రామాల గ్రామ ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## బంజారాలకు బిజెపి మండల అధ్యక్షులు సత్యనారాయణ మద్దతు

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి ఇందల్వాయి మండల కేంద్రంలోని బంజారాల ఆరాధ్య దైవమైన జై సేవాలాల్ జై జగదాంబ వారు ప్రతి సంవత్సరం నిర్వహించేతీజ్ పండుగను నిర్వహించుకోవాలని వారు మండల్ హెడ్ క్వార్టర్ లో వాళు ఏర్పాటు చేయాలని నిర్ణయంతో ఉన్న బంజారాలపై అక్రమ అరెస్టులపై వారిని కలిసి వారితో మాట్లాడిఈరోజు వారికి మద్దతుగా మేమున్నామంటూ వెళ్లిన మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ మాజీ అధ్యక్షులు నాయుడు రాజన్న బిజెపి మండలనాయకులు పాల్గొన్నారు.



## ఇంటింటికి తిరిగి ఫీవరల్ సర్వే

సిరికొండ ఆగస్టు 16( ప్రజా జ్యోతి) సిరికొండ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వారు ఫీవర్ సర్వేలో భాగంగా శనివారం సిరికొండ మండల కేంద్రంలో ఏఎన్ఎం బి స్వరూప ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ఈ స్వరూప, ఏ శ్వేత ఇంటింటి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారు. సిరికొండలో ఒకరికి డెంగ్యూ వ్యాధి వచ్చినట్లు తెలిసింది. ఇంటింటికి వెళ్లి డెంగ్యూ వ్యాధి నివారణకు చర్యలు చేపడుతున్నట్లు స్వరూప తెలిపారు. లార్వా తయారు కాకుండా కుండీలలో కూలర్ లో నీరు నిల్వ ఉండకుండా తీసి వేయించారు. ఎస్సీ కాలనీలో పలు ఇండ్లలో నిలువ ఉంచిన నీరును తీసివేయించారు. కూలర్ లో కుండీలలో పాత ప్లాస్టిక్ డబ్బాలలో నీటిని నిలువ చేయరాదని ఫీవర ల్ సర్వేలో ప్రతి ఇంటింటికి తిరిగి తెలియజేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలను సూచనలు తెలియజేశారు.

## కృష్ణాష్టమి జన్మాష్టమి వేడుకలు





ఇందల్వాయి, మండల ప్రజా జ్యోతి . ఇందల్వాయి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను గ్రామ కమిటీలు,ప్రజల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి (గోకులాష్టమి) పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై కృష్ణ నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.పండుగలో భాగంగా కృష్ణ భక్తి మనసును పవిత్రం చేస్తుంది" "గోపాలుడి కరుణ లభిస్తే జీవితం సాఫల్యం అవుతుందనే భావంతో" గ్రామాలలో మొత్తం పండుగ శోభతో నిండిపోయింది.గ్రామాలలో వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో పాట, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విరజిల్లాలని పూజలు నిర్వహించి ఉట్టి కొట్టడం ప్రారంభించారు.అనంతరం యువకులు ఒకరిపై ఒకరు నువ్వా నేనా అన్నట్లుగా ఉత్కంఠ రేపుతూ పోటాపోటీగా ఉట్టి కొట్టడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. ఉట్టి కొట్టే ప్రయత్నంలో క్షణం క్షణం నువ్వా నేనా అన్నట్లుగా ప్రాంగణం అంతా ఒక్కసారిగా రసవత్తరంగా మారింది.ఉట్టి కొట్టే ప్రాంగణంలో స్థానిక ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును నిర్వహించారు. పలు గ్రామాలలో ఇంకా ముట్టికొట్టే పోటీలు జరుగుతూ ఉన్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామభివృద్ధి కమిటీలు, యువకులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## కిడ్స్ పార్క్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



సిరికొండ ఆగస్టు 16( ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలోని కిడ్స్ పార్క్ స్కూల్లో శనివారం గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపిక ల వేషధారణలో అందరినీ అలరించారు.కృష్ణుడు గోపికలు ఉట్టి కొట్టే కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది పాఠశాల ఆవరణలో కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థుల ఆటపాటల మధ్య ఘనంగా నిర్వహించారు. సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా కృష్ణాష్టమి వేడుకలు పాఠశాల ఆవరణలో కొనసాగాయి గోపికల నడుమ శ్రీకృష్ణుడు వేషాధారణలో చిన్నారులు అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ.. విద్యతో పాటు మన యొక్క సాంస్కృతి సాంప్రదాయాల గురించి విద్యార్థులకు తెలియడం అవసరం అన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఆసిఫ్ సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొండాపూర్ గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు



సిరికొండ ఆగస్టు 16( ప్రజా జ్యోతి) కొండాపూర్ గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు. సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు అయినట్లు గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న తెలిపారు. సబ్ స్టేషన్ కు ఒక్క ఎకరం రెండు గుంటలు స్థలం సేకరించినట్లు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నీ రెటి శ్రీధర్ తెలిపారు. శనివారం హైదరాబాదు లో ఉన్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని తన నివాస గృహంలో మర్యాదపురం కలిసి, గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మొండి వాగుకు చెక్ డ్యాం నిర్మించాలని, హనుమాన్ టెంపుల్ మంజూరు కొరకు ఎమ్మెల్యేకు విన్నవించగా సానుకూలంగా స్పందించి కొండాపూర్ గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీ రెటి శ్రీధర్, జగన్, కిషోర్ గౌడ్, మహేష్ గౌడ్, నర్సయ్య,మోహన్, సాయిలు, ప్రసాద్ గౌడ్, సన్నీ, చంద్ర గౌడ్, తదితరులు ఉన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై




సిరికొండ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) మూడు రోజులు భారీ వర్షాలు దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సిరికొండ ఎస్సై జె రామకృష్ణ. సిరికొండ మండలంలో వర్షాలు వ డు తు న్నం దు వల్ల ( ప్ర మా దా లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రామకృష్ణ తెలిపారు. భారీ వర్షాల దృశ్య మండల ప్రజలు చెరువులు, వాగుల వద్దకు వెళ్లవద్దని, వర్షాలు పడే సమయంలో కరెంటు స్తంభాల దగ్గర, చెట్ల వద్ద నిలబడద్దని ప్రజలకు సూచించారు. వాగులు దాటడానికి ఎవ్వరు సాహసం చేయవద్దు ఏదైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండరాదు, పురాతనమైన ఇండ్లలో ఉండేవారు, వర్షాలు పడే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. శిథిలవస్థలో ఉన్న ఇండ్లలో మనుషులు ఒకవేళ ఉంటే పంచాయతీ సెక్రెటరీని సంప్రదించి ఇల్లును ఖాళీ చేయించాలని మండల ప్రజలకు ఎస్సై సూచించారు.

## ఉప్లూర్ వెళ్ళే మార్గంలో రహదారి గుంతలు ప్రయాణికులకు ప్రమాదం

కమ్మర్ పల్లి ఆగస్టు16, ప్రజా జ్యోతి. కమ్మర్పల్లి మండలం పరిధిలోని ఉప్లూర్ గ్రామానికి వెళ్లే మార్గంలో వరద కెనాల్ దాటి కుడి వైపు కల్వర్ట్ వద్ద పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో ఆ ప్రాంతంలో డాంబర్ రోడ్ రహదారి కొట్టుకుపోవడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో లైట్లలో గుంతలు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశముంది.ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక కమ్మర్పల్లి ఎంపీడీవో రాజా శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు, పోలీసు అధికారులు కలిసి భారీ గేట్లను కల్వర్టు వద్ద ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేయడం జరిగింది తాత్కాలిక చర్యగా గుంతల్లో రాళ్లు వేసి వాహనదారుల రాకపోకలకు కొంత ఉపశమనం కలిగించే ప్రయత్నం చేశారు. తాత్కాలిక పరిష్కారమేనని, రహదారికి శాశ్వత మరమ్మతులు చేసి డాంబోర్ పనులు పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజల భద్రత కోసం సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.





## ఘనంగా జన్మాష్టమి వేడుకలు

ఎడపల్లి ఆగస్ట్ 16(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలంలోని పలు గ్రామాలలో శనివారం శ్రీ కష్ణాష్టమి వేడుకలను చిన్నారి బాల బాలికలతో పాటు గ్రామ పెద్దలు యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి బాలబాలికలు కృష్ణుని గొల్లభామ వేషధరణలో పలువురిని ఆకట్టుకున్నారు. గ్రామంలోని ప్రధాన వీధులలో డప్పు వాయిద్యాల మధ్య ఉట్టీలు పగలగొడుతూ ఆనందోత్సవాల మధ్య కృష్ణాష్టమి వేడుకలను జరుపుకున్నారు. జానకంపేట గ్రామంలోని శివపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో ఒకటో వార్డులో ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో శివపుత్ర గణేష్ మండలి నిర్వాహకులు పాపాయి శేఖర్, రాజలింగం, ఉప్పు సాయిలు, ఉప్పు లక్ష్మణ్, మిద్దె శ్రీధర్ స్థానిక గ్రామ పెద్దలు యువకులు చిన్నారులు పాల్గొన్నారు. అలాగే ఎడపల్లి, మంగళ్ పహాడ్ , కుర్నాపల్లి, జానకంపేట, ఏ ఆర్ పి క్యాంప్, తానాకలాన్ గ్రామాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో గ్రామ పెద్దలు, యువకులు, చిన్నారి బాలబాలికలు, మహిళలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు




ఎడపల్లి ఆగస్ట్ 16(ప్రజాజ్యోతి) ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నైపుణ్యతతో కూడిన విద్యను అందించేందుకు ఎల్లవేళల నావంతు సహకారం ఉంటుందని పాఠశాల పూర్వ విద్యార్థి కృష్ణ రెడ్డి అన్నారు.నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఏ ఆర్పీ క్యాంప్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం శనివారం మినీ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏఆర్పి క్యాంప్ లో చదువుకున్న పూర్వ విద్యార్థి ఎడమ కంటి కృష్ణారెడ్డి భూలక్ష్మి క్యాంప్ నివాసి ప్రస్తుతం అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నాడు. అతను చదివిన పాఠశాల పై మమకారంతో విద్యార్థుల్లో గణిత సామర్థ్యాలను పెంపొందించుటకు గత సంవత్సరము ఒక లక్ష రూపాయలతో గణిత ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు ఆర్థిక సహాయం చేశాడు. అంతేకాకుండా ఈ సంవత్సరము పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచినీరు అందించేందుకు మినీ ఆర్వో ప్లాంట్ ను సుమారు 45 వేల రూపాయలతో వారి తల్లిదండ్రుల చేతుల మీదుగా ప్రారంభించారు. అంతేకాకుండా పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 20,000 రూపాయలతో ప్రింటర్ను కూడా అందించారు.ఈ విధంగా పాఠశాలలో చదివిన జ్ఞాపకాలను గుర్తు చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం కృష్ణ రెడ్డి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి పాఠశాల తరపున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలు



బాల్కొండ ఆగస్టు16 ప్రజాజ్యోతి (రూరల్) : ఈ రోజు బాల్కొండ మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బాల్కొండ చుట్టుపక్క గ్రామల నుండి యువకులు భారీ ఎత్తున పాల్గొని ఉట్టికొట్టడానికి పోటీపడ్డారు. చివరగా బాల్కొండ మండల కేంద్రనికి చెందిన డేర్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఉట్టికొట్టి సంబరాలు చేసుకున్నారు. వారిని యాదవ సంఘం వారు ఘనంగా సన్మానించారు. ప్రజలు యూత్ సభ్యులను అభినందించారు.



# గుండ్ల వాగు ఉధృత ప్రవాహం




సిరికొండ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) నిజామాబాదు పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్ పరిధిలో గల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఏకధాటిగా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శనివారం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్. వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని జలల్పూర్ లో గల సైద్ పూర్ రిజర్వాయర్ మరియు రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొప్పాపూర్ లో గుండ్ల వాగు ను పొంగి పొర్లుతున్న సందర్బంగా లో లెవెల్ వంతెన పైనుంచి పొంగిపొర్లుతున్న వరద జలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ లో లెవెల్ వంతెన పైనుంచి పొంగిపొర్లుతున్న వరదజాలాలు ప్రవహించేటప్పుడు ప్రజలు ఎవరూ కూడా రోడ్డు దాటడానికి ప్రయత్నించవద్దు అని తెలియజేశారు. సమీపంలో లోతట్టు ప్రాంతంలో గల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండల అధికారులను , గ్రామ అధికారులను అప్రమత్తం చేశారు. గ్రామాల్లోని వర్షాల వల్ల కలిగే నష్టాలను ఎప్పటికప్పుడు సమాచారం అందించాల్సిందిగా గ్రామ స్థాయి అధికారులను ఆదేశించారు. మండల ప్రజలు ఎవరు కూడా వాగులు కాలువలు చెరువుల్లోకి చేపలు పట్టేందుకు వెళ్లనీయవద్దని. ఎవరివైనా పాత ఇల్లు కూలిపోయే దశలో ఉంటే అప్రమత్తంగా ఉండి మండల అధికారులకు సమాచారం ఇవ్వవాలని కోరారు. రానున్న రెండు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. అత్యవసర సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700 సంప్రదించాలని ప్రజలకు తెలిపారు.ఈ సందర్భంగా బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, రుద్రూర్ సీఐ ఆర్ కృష్ణ , వర్ని ఎస్ఐ యు. మహేష్ , రుద్రూర్ ఎస్సై శ్రీ సాయన్న , వర్ని ఎంపీడీవో జి. వెంకటేష్ ఉన్నారు.

## లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలు




ఎడపల్లి ఆగస్ట్ 16 (ప్రజాజ్యోతి) శ్రీ కోట మైసమ్మ సహితా లక్ష్మీనరసింహస్వామి దేవాలయం బసవతారక నగర్ ఆధ్వర్యంలో ఆలయ వ్యవస్థాపకులు పసుపులేటి గోపి కిషన్ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లలు రాధాకృష్ణ వేషధారణలో అలరించారు. హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణహరే హరే, కృష్ణం వందే జగద్గురుం అంటూ భక్తితో ఆ భగవంతుని ప్రార్థిస్తూ పూజలు ఘనంగా నిర్వహించారు. తదుపరి ఉట్టి కొట్టే కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు. రాధాకృష్ణ వేషధారణలకు ఆలయ వ్యవస్థాపకుడు పసుపులేటి గోపి కిషన్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్,లోకేష్, కృష్ణ, సుధాకర్, కిషోర్, లింగం,రాకేష్, కైలాస్, సన్నీ, కార్తీక్, అజయ్,విష్ణు, చేతన్,సాత్విక్, అనిరుద్, సాయి, మనీష్, లిఖిత, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ఎస్సై చంద్రమోహన్



రెంజల్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి): మూడు రోజులు భారీ వర్షాలు దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలి రెంజల్ ఎస్సై చంద్రమోహన్.రెంజల్ మండలంలో వర్షాలు పడుతున్నందువల్ల ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. భారీ వర్షాల దృశ్య మండల ప్రజలు చెరువులు, వాగుల వద్దకు వెళ్లవద్దని, వర్షాలు పడే సమయంలో కరెంటు స్తంభాల దగ్గర, చెట్ల వద్ద నిలబడద్దని ప్రజలకు సూచించారు. వాగులు దాటడానికి ఎవ్వరు సాహసం చేయవద్దు ఏదైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండరాదు, పురాతనమైన ఇండ్లలో ఉండేవారు, వర్షాలు పడే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. శిథిలవస్థలో ఉన్న ఇండ్లలో మనుషులు ఒకవేళ ఉంటే పంచాయతీ కార్యదర్శి లకు సంప్రదించి ఇల్లును ఖాళీ చేయించాలని మండల ప్రజలకు ఎస్సై సూచించారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ఎల్లారెడ్డి ఆగస్టు- 16(ప్రజా జ్యోతి) శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు మున్సిపల్ పరిధిలోని గండి మాసానిపేట్ శనివారం ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. పలు వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



సదాశివనగర్ ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలంలోని తిర్మాన్ పల్లి, కల్వరాల్, పద్మాజీవాడి, మోడేగా%శీ%, ధర్మరావుపేట, అమర్లబండ గ్రామాలలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. లబ్ధిదారులు స్పందిస్తూ, పనుల నాణ్యత, పురోగతి పట్ల సంతృప్తిగా ఉన్నట్టు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ.. పేదోడు ఇల్లు కట్టి గృహప్రవేశం చేసిన రోజే విజయం సాధించిన వాళ్ళం అవుతమణి అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ కాలనీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ ని కలిసి నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్, ఎంపీడీవో సంతోష్ కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు లింగ గౌడ్, మద్దెల బాగయ్య వడ్ల రాజేందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాలకు కూలిన ప్రహరీ

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 16. (ప్రజాజ్యోతి) ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాలకు సంబందించిన గోడ కర్షక్ బీ.ఈడి వెనుక సైడ్ గోడ కూలీ పోయింది. గతంలో మూడుసార్లు కూలీ పోవడం వల్ల కాకతీయ నగర్ కాలనీ, 14వ వార్డ్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏడాది ఇలాంటి పరిస్థితి వస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా కూలిన గోడను సందర్శించారు. గోడ కులడంతో సత్వరమే మున్సిపల్ అధికారులకు, డిగ్రీ కళాశాల, శిశు మందిర్ సిబ్బందికి సమాచారం అందించారు. సత్వరమే సహాయక చర్యలు చేపట్టాలని మాజీ మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియా కోరారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ కు ఫోన్ లో వివరించగా, సోమవారం సాయంత్రం 6గంటలకు సమావేశం అయి పూర్తి స్థాయి పరిష్కారం చేయాలనీ కోరారు. ఈ సమావేశంకు డిగ్రీ, కర్షక్ కళాశాల, శిశు మందిర్, కాలనీ వాసులు సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారు. ఘటన స్థలంకు చేరిన డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిష్టయ్యను కాకతీయ నగర్ కాలనీ వాసులు, 14వ వార్డ్ ప్రజలు నిలదిశారు. డిగ్రీ కళాశాల, కర్షక్ బీ.ఈడి కళాశాల, శిశు మందిర్ తీరు పట్ల కాకతీయ నగర్ కాలనీ, 14వ వార్డ్ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తు ఆందోళన చేశారు.



# భారీ వర్షాలకు కూలిన ఇల్లు

గాంధారి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) గాంధారి మండలం, జువ్వాడి గ్రామానికి చెందిన చాకలి సంగవ్వ ఇల్లు శనివారం ఉదయం భారీ వర్షాల కారణంగా కూలిపోయింది. ఇల్లు కూలిన సమయంలో ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు వారు పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో పాత ఇళ్లలో నివసిస్తున్న వారిని అధికారులు ఖాళీ చేయిస్తున్నప్పటికీ, ఇలాంటి సంఘటనలు ఇంకా జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తహసీల్దార్ రేణుక చౌహాన్ మాట్లాడుతూ, వర్షాల కారణంగానే ఆ పెంకుటిల్లు కూలిపోయిందని, ప్రస్తుతం అందులో ఎవరూ నివసించడం లేదని తెలిపారు. కూలిపోయే స్థితిలో ఉన్న పాత ఇళ్లలో ఎవరూ ఉండకూడదని ఆమె ప్రజలను కోరారు.

### వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల పర్యటన

గాంధారి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ పరిస్థితిని అదుపు చేయడానికి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) చందర్ నాయక్ మరియు జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) మురళి మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. వారు తహసీల్దార్ రేణుక చౌహాన్, ఎంపీడీవో రాజేశ్వర్, ఏపీఓ లక్ష్మీనారాయణ, మరియు ఎస్.ఐ. ఆంజనేయులుతో కలిసి పెద్ద గుజ్జుల తండా మరియు తిప్పారాంలలో



పొంగి పొర్లుతున్న వాగులను పరిశీలించారు. రహదారిపై పడిన చెట్టును తొలగించి, రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఏదైనా అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. సహాయక చర్యల కోసం అధికారులు పూర్తి సన్నద్ధతతో ఉన్నారని తెలిపారు. ఈ పర్యటన ద్వారా స్థానిక ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, తక్షణ సహాయం అందించడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు అని తెలిపారు.

## 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు




బీబీపెట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 16 బీబీపేట్ మండలంలోని తూజాల్ పూర్ గ్రామంలో వ్యవసాయపు బోర్లకు విద్యుత్ సరఫరా చేసే ఎస్ ఎస్ 20 లో గల 63 కెవి ట్రాన్స్ఫార్మర్ లో ఓల్టేజి సమస్య అధికంగా ఉండడంతో మోటార్లు కాలిపోతున్నాయని రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ దృష్టికి రైతులు తీసుకెళ్లగా తక్షణమే షబ్బీర్ అలీ ఎస్ ఈ శ్రావణ్ కుమార్ తో మాట్లాడి 100కెవి నూతన ట్రాన్స్ఫార్మర్ మంజూరు ఇప్పించారు. శుక్రవారం రోజున ట్రాన్స్ఫార్మర్ బిగించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతులు పడుతున్న లో ఓల్టేజి ఇబ్బందులు తెలుపగానే సత్వరమే సమస్య తీర్చిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ కిషన్, రైతులు చంద్రాగౌడ్, తలారి ప్రభాకర్, శంకర్, దేవి, రాములు,రంజిత్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాలుకు జాతీయ పురస్కారం

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 16.(ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం దేశంలోనే అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించడం,వ్యక్తిగతంగా 77 సార్లు రక్తదానం చేసినందుకు గాను ఐవీఎఫ్ జాతీయ పురస్కారాన్ని 19 వ తేదీ మంగళవారం రోజున లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మరియు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మెఘవాల్ చే న్యూఢిల్లీలోని హెూటల్ ది అశోక్ లో అందుకోవడం జరిగింది అని తెలియజేశారు. ఈ అవార్డును అందుకోవడానికి సహకరించిన ఐవీఎఫ్ జాతీయ అధ్యక్షులు అశోక్ అగర్వాల్, సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## శాంతి సమావేశం



గాంధారి ఆగస్టు 16(ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంలోని హరలే గార్డెన్‌లో శనివారం రోజున గణపతి ఉత్సవాల నిర్వహణపై శాంతి సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఎస్.ఐ. ఆంజనేయులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణపతి మండపాలను ఏర్పాటు చేయాలనుకునేవారు తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని మరియు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా, ప్రతి మండపానికి సంబంధించిన ఒక వ్యక్తి పూర్తి వివరాలను పోలీసులకు అందించి అధికారులకు సహకరించాలని ఎస్.ఐ. ఆంజనేయులు తెలిపారు.

## దేవునిపల్లి పెద్ద చెరువులో మృతదేహం లభ్యం

కామారెడ్డి రూరల్ 16 ప్రజా జ్యోతి కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి పెద్ద చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది రెండు మూడు రోజుల క్రితం అతను మరణించి ఉంటాడని పోలీసులు అంచనా వేస్తున్నారు అతని వయస్సు 25 నుంచి 35 సంవత్సరాల మధ్యలో ఉందన్నారు ఎందుకు సంబంధించిన సమాచారం ఏమైనా తెలిస్తే దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో సంపాదించాలని దేవునిపల్లి ఎస్సై రంజిత్ తెలిపారు

## విధి నిర్వహణలో మానవత్వం చాటిన ఎంపీడీవో

బిక్కనూరు ఆగస్టు 16( ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని రాగట్లపల్లి, సిద్ధ రామేశ్వర నగర్, గురుజకుంట గ్రామాలలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి శనివారం ఉదయం 11 గంటల సమయంలో నేరుగా వెళ్లి, అక్కడ పాత ఇళ్లలో ఉన్న వారి యోగక్షేమాలు తెలుసుకొని పాత ఇండ్లలో ఉండడం క్షేమం కాదని,వారిని తాత్కాలికంగా గ్రామపంచాయతీ లేదా పాఠశాల భవనంలో కానీ అద్దె ఇంట్లో కానీ ఉండాలని సూచించారు .వారిలో కొంతమంది జంగంపల్లి లో ఉంటామనీ తెలుపగా మానవత్వంతో చార్జీలకు డబ్బులు ఇచ్చి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో రాగట్లపల్లి కార్యదర్శి బాలకృష్ణ ,సిద్ధ రామేశ్వర నగర్ కార్యదర్శి అఖిల ప్రియా పాల్గొన్నారు.



# కార్యదర్శులకు ఎమ్మెల్యే సన్మానం




ఎల్లారెడ్డి ఆగస్టు (15 ప్రజా జ్యోతి ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో సుమారు 3000 ఇల్లు లబ్ధిదారులు నిర్మాణం చేస్తున్నారని అందులో ఇంటి నిర్మాణంలో వేగవంతం చేసి గృహప్రవేశం వరకు కృషిచేసిన పంచాయతీ కార్యదర్శులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రశంస పత్రాలు అందజేసి శాలులతో సన్మానించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో బహుశా మొట్ట మొదటి సారిగా ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేసి గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చిన గ్రామ పంచాయితీ కార్యదర్శులను గౌరవించి, అభినందన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో గ్రామ కార్యదర్శుల పాత్ర అమోఘమని ప్రశంసించారు. గత ప్రభుత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా మంజూరు కాలేదని, వందలాది నిరుపేద కుటుంబాలు ఇల్లు లేక తీవ్రంగా ఇబ్బంది పడ్డారని విమర్శించారు. తాను పదవిలోకి వచ్చిన 20 నెలల వ్యవధిలోనే 3,500 ఇళ్లను ఇంద్రమ్మ హౌసింగ్ పథకం కింద మంజూరు చేయించామని, లబ్దిదారుల ఖాతాల్లో బిల్లులు కూడా జమ అయ్యాయని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు హౌసింగ్ కార్పొరేషన్ ఎండిలను కలిసి మరిన్ని ఇళ్లను ఎల్లారెడ్డి నియోజకవర్గానికి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నరు.

## 63 మంది పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

ఎల్లారెడ్డి ఆగస్టు (15 ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సానిటేషన్ విభాగంలో ఉత్తమ సేవలందిస్తున్న 63 మంది మున్సిపల్ కార్మికుల సిబ్బందిని ఎమ్మెల్యే సన్మానించారు, వారికి అభినందించి ప్రశంస పత్రాలు అందజేసి నూతన యూనిఫామ్ లను అందజేశారు. కార్యక్రమంలో కార్మికులతో శ్రద్ధగా విధులు నిర్వహించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్రంలో మొత్తం 140 మున్సిపాలిటీ స్థానాల్లో ఎల్లారెడ్డికి పరిశుభ్రత పారిశుధ్యంలో 67వ స్థానం దక్కడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కుడుముల సత్యనారాయణ, మున్సిపల్ మేనేజర్ స్రవంతి, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మహిళా నాయకురాలు అరుణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పారిశుధ్య కార్మిక సిబ్బందిలు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి**




ఎల్లారెడ్డి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, నిమజ్జనం సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలని ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాలులో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను మండలంలో కులమతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునే సాంప్రదాయాన్ని అలాగే కొనసాగించాలని కోరారు. వినాయక విగ్రహాల ప్రతిష్ఠ నుంచి నిమజ్జనం పూర్తయ్యేంత వరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో సీఐ రాజారెడ్డి, ఎస్సై బొజ్జ మహేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల గణేష్ మండలి నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అధికారుల ఆకస్మిక తనిఖీ

బిక్కనూరు ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం రాష్ట్రస్థాయిలోని అధికారులైన,డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నరేందర్ కుమార్ ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని మందుల నిలువలను, గదులను ,రక్త పరీక్షలు చేసే కేంద్రంలో, గదులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రాథమిక కేంద్ర వైద్యురాలైన యమిమాని ఏప్రిల్ నుండి ఈరోజు వరకు వచ్చే డెంగ్యూ కేసుల వివరాలను, ప్రతిరోజూ చేసే రక్త పరీక్షల వివరాలను, మందుల నిర్వహణ,ఏ వాదితో బాధపడుతూ అడ్మిట్ అవుతున్నారో ,పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా వారం రోజులు తీవ్రమైన జ్వరాలు ఉన్న నేపథ్యంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఈ పది రోజుల్లో ప్రసాదం కోసం ఉన్న గర్భిణీ స్త్రీల వివరాలను అడిగి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. మందుల నిల్వలు తగినంత నిల్వ ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్యాధికారి యమిమా నిస్వార్థమైన సేవల ను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన అవార్డును అధికారులు ఆమెని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ ,మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





# వినాయక ఉత్సవాలకు డీజే అనుమతి లేదు

**-ఎస్సై భార్గవ్ గౌడ్**

నాగిరెడ్డిపేట్,ఆగష్టు16(ప్రజాజ్యోతి): వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నాగిరెడ్డిపేట్ ఎస్సై భార్గవ్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వినాయక చవితి పండుగ నేపథ్యంలో అన్ని మతాల పెద్దలు,వినాయక మండపాల నిర్వహకులతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ వినాయక మండలపాలకు ఉత్సవ కమిటీలు పోలీసుల అనుమతి తప్పకుండ తీసుకోవాలని,గతంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు మాత్రమే అనుమతి ఉందని,కొత్తగా ఏర్పాటు చేసే వినాయక మండపాలకు ఎలాంటి అనుమతి లేదని,మండపాలను రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేయరాదని,ఇతర మతాల వారికి ఇబ్బందులు కలిగించరాదని, డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, మత విశ్వాసాలను రెచ్చగొట్టరాదని,ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. పోలీసు వారి సూచనలు ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మతాల మత పెద్దలు,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



గాంధారి ఆగష్టు 16(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని నేరల్ తాండ, నాగ్లూర్ తాండ, దుబ్బా తాండ, చేద్మల్ తాండ, బీర్మల్ తాండ, గొల్లడి తాండ, తిప్పరం తాండ, గుర్జల్ తాండ, కాయితీ తాండ, కొండాపూర్ తాండ, సిద్దాపూర్ తాండ మరియు అన్ని మధుర లాబాన తండాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. లాభనా సమాజ్ నాయకులు మాట్లాడుతూ..ఈ పండుగను తాము అత్యంత పవిత్రంగా భావించి వైవిధ్యంగా జరుపుకుంటారని తెలిపారు. కృష్ణాష్టమి రోజు భార్యాభర్తలు ఉపవాసం ఉండి, రాత్రికి కృష్ణుడికి పూజ చేసిన తర్వాత మాత్రమే భోజనం చేస్తారు. ఈ సందర్భంగా వారు సాంప్రదాయ దుస్తులు ధరించి, చేనుల నుంచి సేకరించిన మట్టితో, బావి నుంచి తెచ్చిన నీటితో తమ ఇళ్లలో కృష్ణుడి ప్రతిమలను తయారు చేస్తారు. వారు 'మాల్ పూరి' అనే తీపి పదార్థాన్ని తయారు చేసి కృష్ణుడికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు చేస్తారు. మరుసటి రోజు కృష్ణుడి ప్రతిమలను చెరువులో నిమజ్జనం చేసి వేడుకలను ముగిస్తారు.

## ఉత్తమ అధ్యాపకురాలిగా సిహెచ్. మీనా



సదాశివనగర్ ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నుండి ఉత్తమ అధ్యాపకురాలిగా సి. హెచ్. మీనా ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి తెలిపారు . కళాశాలలో వివిధ రకాలైన బాధ్యతలైన ఎగ్జామ్ బ్రాంచ్ కో ఆర్డినేటర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ లాంటివి బాధ్యతాయుతంగా బాధ్యతలు నిర్వర్తించినందుకు 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీనాను అధ్యాపకులు, అభినందించారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కామారెడ్డి రూరల్ ఆగస్టు 16 ప్రజా జ్యోతి కామారెడ్డి మండలంలోని గర్గుల్ ఇస్రోజీవాడి చిన్న మల్లారెడ్డి గూడెం షాబ్దాపూర్ నర్సనపల్లి రామేశ్వర్ పల్లి వడ్లూర్ లింగయ్య పల్లి లింగాపూర్ పాత రాజంపేట గ్రామంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా బాల బాలికలు చిన్ని కృష్ణుడు గోపిక రాగల వేషధారణలో సూపర్లను అపట్టుకున్నారు పాలు వేషధారణలో అకట్టుకున్నారు ఈ సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముగుళ్ల సాయగౌడ్ మొగుళ్ళ రామా గౌడ్ మొగుళ్ళ వేదన్న గౌడ్ పాల్గొన్నారు

## సామూహిక భగవద్గీత పారాయణం

బిక్కనూరు ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) బిక్కనూర్ మండలంలోని రామేశ్వర్ పల్లి మార్కండేయ ఆలయంలో గత నెల 26వ తారీఖున 30 మందితో సామూహిక భగవద్గీత పారాయణం ప్రారంభించారు .ఆగస్టు 15 కి 21 రోజు కావడంతో, పారాయణం పూర్తి అయిన సందర్భంగా మార్కండేయ భగవానునికి శనివారం రోజు అన్న, ప్రసాదాలు సమర్పించి, భక్తులు స్వీకరించడమైనది. పద్మశాలి సంఘం సభ్యులు ఏక్ నాథ్, బాల్ లింగం, గంగారం, మహేష్ మరియు, హిందూ జాగృతి సభ్యులు రవీందర్ రెడ్డి ,రాజిరెడ్డి, విలాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతకు దక్కిన అవార్డు



భిక్కనూరు ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి యమీమా నిస్వార్థమైన సేవలను ప్రభుత్వం గుర్తించి 79 వ స్వతంత్ర వేడుకలలో ఉత్తమ వైద్యురాలి అవార్డును రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఇందులో భాగంగా "ప్రజా జ్యోతి" పత్రిక వైద్యురాలని అభినందించి, ఆమె మనోభావాన్ని అడిగి తెలుసుకోగా ఆమె మాట్లాడుతూ సేవే లక్ష్యంగా తను వైద్య వృత్తిలోకి వచ్చినట్టు తెలిపారు. ఉద్యోగం అని కాకుండా ప్రజలకు నిస్వార్థమైన సేవల్ని అందించాలంటే అది కేవలం వైద్యరంగం లోనే సాధ్యపడుతుందని, ఈ రంగాన్ని ఎంచుకున్నట్టు ఆమె తెలిపారు .

## గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



సదాశివనగర్ ఆగస్ట్15 (ప్రజాజ్యోతి) గణేష్ ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రైతు వేదికలో సిఐ సంతోష్ కుమార్, ఎస్సై పుష్పరాజ్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో, ఉత్సవ కమిటీ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు గణేష్ పండుగను ఆసరాగా చేసుకొని ఫేక్ లింకులు పంపిస్తారని వాటిని క్లిక్ చేయవద్దని సూచించారు. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల పర్మిషన్ తీసుకోవాలన్నరు. మండపాల వద్ద డీజెలకు అనుమతి లేదని, లౌడ్ స్పీకర్లతో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా మండపాల నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శోభయాత్ర సమయంలో విద్యుత్ సరఫరాలో తగు సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్, వివిధ శాఖల అధికారులు, పోలిస్ లు పాల్గొన్నారు

## ఎస్ఐ పనితీరుపై ప్రజల హర్షం:



భిక్కనూరు ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని పరిసర గ్రామాలలో స్వతంత్ర దినోత్సవ నిబంధనలను ఉల్లంఘించి కల్లు మరియు మద్యం దుకాణాలను తెరిచిన ఐదుగురిని అర్ధరాత్రి వెతికి గాలించి కేసు నమోదు చేశారు.కల్లు దుకాణాల పట్ల కఠినంగా వ్యవహరించడం పై స్థానిక మహిళలు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 16.(ప్రజాజ్యోతి) తెలంగాణ ప్రభుత్వం యొక్క సూచనల ప్రకారం మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్ మరియు వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ జిల్లాలో గల ఆసుపత్రుల్లో ఆరోగ్య సౌకర్యాల గురించి మరియు సీజనల్ వ్యాధులు నియంత్రణ మరియు నివారణ చర్యల కార్యకలాపాల సంసిద్ధత ఏర్పాట్లను తనిఖీ చేయడానికి కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, దోమకొండ సామాజిక ఆరోగ్య కేంద్రం , భిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మరియు ఒక ప్రైవేట్ హాస్పిటల్, దేవి హాస్పిటల్, కామారెడ్డి సందర్శించారు .ఇట్టి ఆసుపత్రిలలో డెంగ్యూ, వైరల్ జ్వరాలవంటి అన్ని రకాల జ్వర కేసులను సీజనల్ వ్యాధుల చికిత్సలు , మరియు వైద్య సేవల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలను పరిశీలించి ధృవీకరించారు. మరియు కాలానుగుణ వ్యాధుల కేసులు మరియు అందుబాటులో ఉన్న సౌకర్యాలతో సంతృప్తి వ్యక్తం చేశారు.



## అభివృద్ధి పనులలో పాల్గొన్న ఎమ్మెల్యే

రామారెడ్డి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం కన్నాపూర్ తండా శ్రీ జగజంబ శ్రీ సేవాలాల్ మహారాజ్ టెంపుల్ లో దర్శించుకున్న ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్మోహన్ రావ్, కన్నాపూర్ తాండ కాంగ్రెస్ నాయకులు టెంపుల్ లో శాలువా తో సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా ఇంద్రమ్మ ఇల్లు చేపడుతున్న లబ్ధిదారుల స్థితిగతులను తెలుసుకున్నారు. అదేవిధంగా తండాలో మూడు ఇండ్లు ఫారెస్ట్ అధికారులు ఆపడంతో అక్కడికి వెళ్లిన ఎమ్మెల్యే ఎఫ్డిఓ రామకృష్ణ తో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరిగింది. లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. మరియు గత కొన్ని నెలల ముందు కాంగ్రెస్ కార్యకర్త కాట్రోత్ నర్సింగ్ యాక్సిడెంట్ అవడంతో అతని ఇంటికి వెళ్లి పరామర్శించి బ్యాటరీ త్రీ వీలర్ ను, గూగులోత్ రమేష్ తండ్రి కొమర్యి ఇద్దరికీ ఇస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ సర్మన్ నాయక్, గ్రామ అధ్యక్షులు శంకర్ నాయక్,శ్రీనివాస్ లచ్చిరాం, రెడ్యా, రవి తేజ, గోవింద్, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాతుర లాభానలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్

గాంధారి ఆగష్టు 16(ప్రజాజ్యోతి) శ్రీ కృష్ణాష్టమి నాడు తెలంగాణ లబన సమాజ్ 9 నియోజకవర్గాల్లో, 150 తాండాలలో లాబన జెండాను ఆవిష్కరించడం జరిగిందని లాబన సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు ఎల్లారెడ్డి బహిరంగ సభలో కాయితి లంబాడా, లాబన లంబాడా వర్గాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఆ హామీని ఇప్పటికీ నెరవేర్చలేదు.ముఖ్యమంత్రి తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు, స్థానిక ఎమ్మెల్యేలు తమ సమస్యలను పట్టించుకోవడం లేదు.తమ సమస్యలను పరిష్కరించకపోతే, స్థానిక గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని హెచ్చరించారు.గిరిజనులతో పాటు 10% రిజర్వేషన్ కల్పించాలి.లబనా లంబాడా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి పోడు భూములు సాగు చేసుకుంటున్న తమ వారికి పోడు పట్టాలు ఇవ్వాలి.ఈ డిమాండ్లను అమలు చేయకపోతే, ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుర్జల్ తాండ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు పురస్కారం



భిక్కనూరు ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల మహిళా సమైక్య ఏపీఎం సాయిలు ఉత్తమ అధికారిగా ఎంపికై కామారెడ్డి లో జరిగిన 79వ స్వతంత్ర వేడుకలలో ఆయనకు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ సంఘం చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు.గతంలో దోమకొండలో మహిళా సమైక్య అభివృద్ధికి కృషి చేసిన ఏపీఎం సాయిలు ని గుర్తించి ఉత్తమ ప్రశంసా పత్రం అందించారు.అదేవిధంగా బిక్కనూరులో కూడా ఆయన సేవలు విస్తృత పరుస్తారని "ప్రజా జ్యోతి" ప్రత్యేక అభినందనలు తెలిపింది.

## సెల్ టవర్ ఎక్కి యువకుడి నిరసన

నాగిరెడ్డిపేట్,ఆగష్టు16(ప్రజాజ్యోతి) ..తన ఇంటి వద్ద చిమ్మచీకటి ఉన్న విద్యుత్ స్థంభం ఏర్పాటు చేయడం లేదని ధర్మారెడ్డి గ్రామానికి చెందిన వ్యక్తి గ్రామశివారులో గల సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు.ధర్మారెడ్డి గ్రామానికి చెందిన జోడు గంగరాజు తన ఇంటి ముందు వీధి దీపాలు లేవని చిమ్మ చీకటిగా ఉంటుందని, విద్యుత్ స్థంభం ఏర్పాటు చేయాలనీ విద్యుత్ అధికారులు సంప్రదించగా సమస్య పరిస్కారం కాకపోవడంతో గత నెలక్రితం ఇదే సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు.కాగా అధికారులు హామీ ఇచ్చినప్పటికి విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయకపోవడంతో శనివారం మరోమారు సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు.విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ నాగరాజు సంఘటన స్థలానికి వెళ్లి గంగరాజు పెద్దనాన్నను సంప్రదించి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని కానీ ఇంటి ప్రక్కన నుంచి తీగలు వెళ్లడంతో వారు నిరకరిస్తున్నారని మీరు వారికి మాట్లాడి ఒప్పిస్తే మేము విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తామని భరోసా ఇవ్వడంతో సెల్ టవర్ దిగినట్లు స్థానికులు తెలిపారు.

